క్లుప్తంగా

నేడు దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ల పంపిణీ

పాలకొల్లు అర్బన్: మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటలకు పాలకొల్లు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారని పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే పాలకొల్లు గాంధీబొమ్మల సెంటర్‌లో దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

క్రీడలను ప్రోత్సహించాలి


ఆటగాళ్లను పరిచయం చేసుకుంటున్న మేకల సతీష్

నరసాపురం: గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వ్యాపారవేత్త మేకల సతీష్ అన్నారు. కేపీ పాలెంలో జరుగుతున్న కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ముఖ్యంగా చెడు అలవాట్ల వైపు వెళ్లకుండా ఉండాలంటే వారు క్రీడలవైపు చూసేలా చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కబడ్డీ ఒక మంచి క్రీడ అని అన్నారు. ఆరోగ్యం, దేహదారుఢ్యం పెరుగుతుందని చెప్పారు. గణపతి ఉత్సవాలను పురస్కరించుకుని కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ వారు సతీష్‌ను సత్కరించారు.

ముఖదారమ్మ సన్నిధిలో గ్రూప్ 1 విజేతలు


ముఖధారమ్మ ఆలయంలో ఆశీర్వచనం తీసుకుంటున్న గ్రూప్‌-1 విజేతలు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అచ్చుగట్లపాలెం చిత్రావిచెరువు గట్టున కొలువై ఉన్న శ్రీ ముఖధారమ్మవారిని ఇటీవల గ్రూప్‌-1 ఫలితాల్లో విజేతలుగా నిలిచిన సభ్యులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం పట్టణానికి చెందిన గ్రూప్ 1 విజేత రావూరి అభిషేక్ ఏర్పాటు చేసిన ఆత్మీయ విందుకు తన సన్నిహితులైన గ్రూప్‌-1 విజేతలు పాల్గొన్నారు. ముందుగా ఆ ప్రాంతంలో ఉన్న ముఖదారమ్మను దర్శించుకోగా అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ వారికి ఆశీర్వచనం చేశారు. డిప్యూటీ కలెక్టర్లు కె.మాధురి, జి.భాను, సంఘీత్ మాధుర్, ఏటీఓ సమీర్ కృష్ణ, జిల్లా రిజిస్ట్రార్ ఎ.మూర్తి, డీఎస్పీ సివిల్ రావూరి అభిషేక్, హెల్త్ ఏఓ జయకృష్ణ, డీఎస్పీ సివిల్ జయకృష్ణ, డీఎస్పీ జైల్స్ సూర్య కుమార్‌లు పాల్గొన్నారు. అనంతరం వీరికి ఆలయ అధ్యక్షులు కుంపట్ల చిన్నరాజా, చెక్కా కృష్ణ ట్రస్టుబోర్డు సభ్యులు అమ్మవారి శేషవస్త్రం, పూలమాలలతో సత్కరించారు.

బాధిత పెయింటర్స్‌కు ఆర్థిక సహాయం


బాధితులకు నగదు అందజేస్తున్న పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: ఆపదలో ఉన్న పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులకు సంఘం ఎప్పుడూ తనవంతు సహాయ సహకారాలు అందిస్తుందని పట్టణ ది ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నీలం రవి అన్నారు. ఆదివారం స్థానిక పెయింటర్స్ అసోసియేషన్ భవనంలో బాధితులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన బొంద ఆనంద్‌బాబుకు రూ. 6 వేలు, ఆరోగ్య రీత్యా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వాసా నాగరాజు, నమ్మి రమేష్‌లకు రూ. 3 వేలు చొప్పున ఇద్దరికి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సెక్రటరీ వల్లూరి రామబ్రహ్మం, ట్రెజరర్ సమతం చంద్రరావు, కె. బాలాజీ, మబ్జాన్, షేక్ బాబ్జి, నీల్ కమల్ మూర్తి, బి.శివ పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

పాలకోడేరు: కుముదవల్లిలో సెయింట్ పాల్ లూథరన్ ప్యారిస్ చర్చి, నవశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ప్యారిస్ పాస్టర్ వి.లాభాను ఆదివారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో మొత్తం 50 జట్లు పాల్గొంటాయన్నారు. మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన జట్లకు వరుసగా రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు అందజేస్తామన్నారు. తొలిరోజు కుముదవల్లి చినపేట, కుముదవల్లి పెదపేట జట్లు తలపడ్డాయి. కమిటీ మెంబర్లు యాల ఏలియా, గుమ్మళ్ల భూషణం, పి జీవరత్నం, పాము ఫ్రాంక్లిన్, వై.ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి


నరసాపురం: చీపురు పట్టి రోడ్లు శుభ్రం చేస్తున్న ప్రభుత్వ ఛీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు


యలమంచిలి: యలమంచిలి సెంటర్‌లో రోడ్లు శుభ్రం చేస్తున్న ఎంపీపీ రావూరి వెంకటరమణ

నరసాపురం: పరిసరాల పరిశుభ్రత అనేది మనందరి బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గాంధీజీ 154వ జయంతిని పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చియన పిలుపులో భాగంగా ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని థామస్‌బ్రిడ్జి వద్ద నుంచి 216 జాతీయరహదారి పొడవునా కాలువ గుట్టు వెంబడి చెత్తను తొలగించే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి స్వయంగా చీపురు పట్టుకుని చెత్తను శుభ్రంచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రోజురోజుకూ పురోగమిస్తోందని అన్నారు. అయితే పరిశుభ్రత విషయంలో ఉన్న లోటుపాట్లను సరిద్దడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, కౌన్సిలర్లు సిర్రా కాంతమ్మ, మల్లాడి బుజ్జి, కావాలి నాని, గోరు సత్తిబాబు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బర్రి శంకరం పాల్గొన్నారు.

బీజీబీఎస్ మహిళా కళాశాలలో

బీజీబీఎస్ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు కళాశాల ఆవరణను శుభ్రం చేశారు. కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సి.నీరజ, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆఫీసర్ కె.రజనీ కుమారి పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

యలమంచిలి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనమంతా ఆరోగ్యంగా ఉంటామని ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి అన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆమె యలమంచిలి సర్పంచ్ బర్రే మేరీతో కలసి యలమంచిలి సెంటర్‌లో రోడ్లు శుభ్రం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వెంకట కోటి మురళీకృష్ణ (బుజ్జి) వార్డు సభ్యులు అప్పాబత్తుల బాలు తహసీల్దార్ మాతా సునీల్‌కుమార్, ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, ఈఓపీఆర్డీ షరీఫ్, హైస్కూల్ హెచ్ఎం చింతా చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

సీతారాంపురంలో

నరసాపురం రూరల్: మహాత్ముని ఆశయ సాధన కోసం స్వచ్ఛమైన భారత్ నిర్మాణానికి ప్రజలంతా భాగస్వామ్యం వహించాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో అంతా భాగస్వామ్యం వహించాలని (డీపీఆర్‌సీ) జిల్లా పంచాయతీల టెక్నికల్ కోఆర్డినేటర్ యడ్వర్డ్ అన్నారు. ఆదివారం సీతారాంపురం సౌత్ గ్రామ పంచాయతీ సర్పంచ్ దొండపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో యడ్వర్డ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ఆర్డీవో అంజనేయశర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను గుర్తించక పోవడంవల్లే అపారిశుధ్యం నెలకొంటుందన్నారు. అనంతరం జాతీయ రహదారి వద్ద మానవహారం ఏర్పాటు చేసి పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య సేవలందిస్తున్న క్లాప్ మిత్రాలను ఘనంగా సన్మానించారు. తొలుత గ్రామ సచివాలయం వద్దనుండి భారీ ర్యాలీగా ప్రధాన రహదారుల మీదుగా స్వచ్ఛభారత్ నినాదాలు చేస్తూ ప్లకార్డులు ప్రదర్శించారు. రోడ్డు కిరువైపులా ఉన్న చెత్తను తొలగించడంతోపాటు రోడ్లు ఊడ్చి శుభ్రంచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు దొండపాటి వెంకట్, పులపర్తి భ్రమరాంభాదేవి, సొసైటీ ప్రెసిడెంట్ పులపర్తి ప్రతాప్, దొంగ మోహనరావు, ఎంపీటీసీ మాదాసు వెంకటలక్ష్మి, ఎంఈవోలు పుష్పరాజ్యం, జాన్ ప్రభాకర్ పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌తో మెరుగైన సమాజం

పెనుగొండ: స్వచ్ఛ బారత్‌తో మెరుగైన సమాజ నిర్మాణం జరుగుతుందని ఆచంట ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా వల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సంత మార్కెట్‌లో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నేలపూడి బేబీ, కార్యదర్శి జీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు. పెనుగొండలో సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవను నిర్వహించారు. ఎంపీడీఓ ఎస్.శ్రీనివాస్ దొర సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేసారు. కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు బాలం కనకదుర్గ, చేవూరిశ్రీదేవి, కాకి ప్రభాకర్, వేంద్ర మంగ, పులిగోరు రవికుమార్, మండా ప్రసాద్, సిద్దిరెడ్డి స్వాతి హేమ, వెలగల శ్రీనివాస్‌రెడ్డి, దొమ్మేటి దేవి పాల్గొన్నారు.

ఆచంటలో

ప్రధానమంత్రి మోదీ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్వచ్ఛతా హీ సేవా భారీ స్థాయిలో నిర్వహించారు. ఉదయం నుంచి సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆచంట జెడ్పీ హెచ్ స్కూ లు పరిస ర ప్రాంతాలు, పలుకూడళ్లలో రోడ్లు శుభ్రం చేశారు. పెనుమంచిలిలో సర్పంచ్ గణేషుల శేషువేణి సుబ్బారావు ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆచంట ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, పెచ్చెట్టి సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మట్టా ఆనంద్‌కుమార్, కుక్కల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లులో..

పాలకొల్లు అర్బన్: పరిసరాల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించవచ్చని జిల్లా ఎస్పీ యు రవిప్రకాష్ అన్నారు. మండలంలోని లంకలకోడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పాఠశాల ఆవరణలో శ్రమదానం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో డీఎస్పీ కె మనోహరాచారి, సీఐ కుడుపూడి సతీష్, ఎస్సై ఎస్ శ్రీనివాసు, ఎంఈఓ ఆర్ఎన్‌వీఎస్ గంగాధరశర్మ, పాఠశాల హెచ్ఎం జీబీజే ప్రసాదరావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రంతోనే ఆరోగ్యం

పోడూరు: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిన్నూరు సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు జిన్నూరు గ్రామంలో ఆదివారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మంచినీటి చెరువు వద్ద పరిసరాలను శుభ్రం చేసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు భూపతిరాజు సరస్వతి, పంచాయతీ కార్యదర్శి వి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో


స్వచ్ఛతా హీ సేవలో పాల్గొన్న ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు, అధికారులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక శ్రీ క్షీరారామలింగేస్వర స్వామి ఆలయంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఆలయాన్ని పరిశుభ్రం చేశారు. ఆదివారం ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, ట్రస్ట్‌బోర్డు సభ్యులతో పాటు బీజేపీ సభ్యులు ఆలయ పరిశుభ్రతలో పాల్గొన్నారు. ఆలయం ప్రదక్షిణ మండపం, హోమశాల, ఉత్సవ విగ్రహాలు, గోశాల మండపాలను పరిశుభ్రం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు వేస్ట్ మెటీరియల్‌ను డస్ట్‌బిన్‌లలో వేసి స్వచ్ఛతా హీ సేవకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు జక్కంపూడి కుమర్, కొల్లి ప్రసాద్, బైల శ్రీదర్, గవర పవన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


నరసాపురం రూరల్: సీతారాంపురం నార్త్ పరిసరాలు శుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


పెనుగొండ: రోడ్లును పరిశుభ్రం చేస్తున్న సర్పంచ్ శ్యామలాసోనీ


పాలకొల్లు అర్బన్: లంకలకోడేరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రమదానం చేస్తున్న ఎస్పీ యు.రవిప్రకాష్


పోడూరు: జిన్నూరులో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

వృద్ధులను ఆదరించడం అభినందనీయం

పాలకొల్లు అర్బన్: సమాజంలో పిల్లల చేత నిరాధరణకు గురైన వయో వృద్ధులను ఆదరించి వారికి సేవలందించడం అభినందనీయమని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) అన్నారు. పాలకొల్లు పట్టణంలో రాహుల్ సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపకుడు జోగాడ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా 100 మంది వృద్ధులకు గుడాల గోపి చేతుల మీదుగా ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులకు పులిహోర అందించారు. గత 15 ఏళ్లుగా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకుడు ఉమామహేశ్వరరావును గోపి శాలువాతో సత్కరించి అభినందించారు. చింతలపూడి, దెందులూరు నియోజకవర్గాల వైఎస్సార్ సీపీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, పట్టణ పార్టీ అధ్యక్షుడు చందక సత్తిబాబు, పార్టీ నాయకులు జోగి వెంకటేశ్వరరావు, గవర బుజ్జి, చెన్ను విజయ్, పాలపర్తి కృపానాథ్, జోగి వడ్డికాసులు, ఎస్ఎన్ మూర్తి, బుడితి పోలురాజు తదితరులు పాల్గొన్నారు.


పాలకొల్లు అర్బన్: రాహుల్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న గుడాల గోపి


యలమంచిలి: కొంతేరులో వృద్ధులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

వృద్ధుల అనుభవమే యువతకు మార్గం

యలమంచిలి: వృద్ధుల అనుభవసారమే యువతకు మార్గమని కొంతేరు మాజీ సర్పంచ్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షురాలు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి అన్నారు. జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కొంతేరు గ్రామ సచివాలయం వద్ద వయో వృద్ధులు వర్ధినీడి సత్యనారాయణ, కత్తుల నవోమణిలను ఆదివారం ఆమె ఆధ్వర్యంలో గ్రామ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలన్నా, యువతకు మార్గనిర్దేశం చేయాలన్నా వృద్ధుల అనుభవం అవసరమన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పోలుకొండ ఏలియా భక్తసింగ్, నిమ్మకాయల రామకృష్ణ, పోలుకొండ వెంకటేశ్వరరావు, పులపర్తి పెద వెంకటరత్నం వీఆర్వో గెడ్డం చిన సత్యనారాయణ వెల్ఫేర్ అసిస్టెంట్ పాలంకి రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు శౌర్య జాగరణ రథయాత్ర

యలమంచిలి: విశ్వహిందూ పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 14 వరకు దేశ వ్యాప్తంగా జరిగే శౌర్య జాగరణ రథయాత్ర యలమంచిలి మండలంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు భజరంగదళ్ మండల అధ్యక్షులు దివి ప్రకాష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏనుగువానిలంక గ్రామంలో బాడవ రోడ్డు వద్ద ప్రారంభమయ్యే ఈ రథయాత్ర చించినాడ, కలగంపూడి, కాజ, కొంతేరు, అడవిపాలెం, మేడపాడు, శిరగాలపల్లి, కట్టుపాలెం, సంగటిరేవు, సీతమ్మచెరువు, కాంబొట్లపాలెం, గుంపర్రు, ఇలపకుర్రు గ్రామాల మీదుగా దొడ్డిపట్ల చేరుకుంటుందన్నారు. దొడ్డిపట్లలో సభ నిర్వహిస్తామని ఆయన వివరించారు.

ఆచంటలో రికార్డు స్థాయిలో అభివృద్ధి

పెనుగొండ: ఆచంట నియోజకవర్గంలో ఆచంట, పెనుమంత్ర, పోడూరు మండలాల్లోని రూ. 7.27కోట్లు విలువైన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు మంగళవారం ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో అట్టహాసంగా చేయడానికి ఏర్పాట్లు చేశారు. సోమవారమే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసినా ఎంపీ, ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి అత్యవసర సమావేశాల నేపథ్యంలో మంగళవారానికి వాయిదా వేశారు. మంగళవారం ఎంపీ , ఉభయ గోదావరి జిల్లాల కోఆర్డినేటర్ మిథున్‌రెడ్డి, శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు, రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, అమలాపురం ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్సీలు వంక రవీంద్రనాథ్, కుడిపూడి సూర్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలా రెడ్డి, శెట్టిబలిజ కార్పోరేషన్ ఛైర్మన్ డాక్టర్ గుబ్బల తమ్మయ్యలతో కలసి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభోత్సవాలు నిర్వహిస్తారు. మంగళవారం ఉదయం 9 గంటలకు భట్లమగుటూరులో రూ.20 లక్షలతో నిర్మించిన పీహెచ్‌సీ వార్డు రూం, రూ.10 లక్షలతో నిర్మించిన ప్రాథమికోన్నత పాఠశాల క్లాసురూంను, 9.30 గంటలకు ఆలమూరులో రూ.27.5లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్, 10 గంటలకు కొయ్యేటిపాడులో రూ. 17.5 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్‌ను, రూ.20లక్షలతో గడపగడపకూ మన ప్రభుత్వంలో నిర్మించిన సీసీ రహదారులను, రూ.21.8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, ఉదయం 10.15 గంటలకు సత్యవరంలో రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయంనూ, నెగ్గిపూడిలో 10.30 గంటలకు రూ.21,8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ,వెలగలేరులో 10.45 గంటలకు జెడ్పీ, గడపగడపకూ మన ప్రభుత్వం నిధులు రూ. 58 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్లు, మార్టేరులో 11 గంటలకు రూ.22.95లక్షలతో నిర్మించిన బస్టాండును, రూ.10 లక్షలతో నిర్మించబోయే ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ శంకుస్థాపన, ఆచంటలో రూ.20 లక్షలతో నిర్మించిన సచివాలయం, రూ.15 లక్షలతో నిర్మించిన పంచాయతీ భవనం, రూ. 3 కోట్లుతో నిర్మించిన ఎస్సీ వసతి గృహం, 12 గంటలకు తూర్పుపాలెంలో రూ.35 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనం, పంచాయతీ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన, రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, రూ.21,8 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, రూ.17.5 లక్షలతో నిర్మించిన హెల్త్ క్లినిక్‌లకు ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నారు.


ఆచంటలో రూ.3 కోట్లతో నిర్మించిన బాలికల వసతి గృహం

అట్టహాసంగా గణపతి నిమజ్జనాలు

పెనుగొండ: గణపతి నిమజ్జనాలు పెనుగొండ మండలంలో అట్టహాసంగా నిర్వహిసుతన్నారు. ఆదివారం సిద్ధాంతం కృష్ణానంద పురంలో ఇలపర్రు కాలువ కుర్రోళ్ల ఆధ్వర్యంలో ఏకంగా భారీ క్రేన్‌పై డీజే, లైటింగ్ ఏర్పాటు చేసి హోరెత్తించారు. భారీ క్రేన్‌పై ఏర్పాటు చేసిన డీజేను తిలకించడానికి యువత ఉత్సాహంగా తరలి వచ్చారు. గణపతి ప్రతిమను పచ్చిపూలతో అలంకరించిన వాహనంపై ఉత్సవం నిర్వహించారు. సిద్ధాంతం గ్రామ చౌదరి రామాలయం వద్ద గణపతి ఉత్సవాలు ముగింపు సందర్భంగా నిర్వహించిన భారీ అన్న సమారాధన విందు భోజనంలా నిర్వహించి ఆకట్టుకొన్నారు. పూతరేకులు, వెజ్ బిరియాని, పులిహోర, వివిధ రకాల పిండి వంటలతో ప్రత్యేక విందుగా అన్న సమారాధన నిర్వహించారు.


కృష్ణానందపురంలో గణపతి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

రూ.1.16 లక్షలకు లడ్డూ వేలం

ఆచంట మండలం కరుగోరుమిల్లి శివారు ముత్యాలవారిపాలెంలో 11వ విజయ గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా నవరాత్రులు పూజలందుకొన్న లడ్డూ ప్రసాదం వేలం ఏకంగా రూ.1.16లక్షలుకు వెళ్లింది, స్వామి వారి లడ్డూను గ్రామానికి చెందిన యాతం రామలక్ష్మీ దంపతులు దక్కించుకున్నారు.

ఎంఆర్ రాజుకు గాంధీ శాంతి పురస్కారం

కాళ్ల: గాంధీ జయంతిని పురస్కరించుకుని పెదఅమిరం గ్రామానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎంఆర్ రాజు 'గాంధీ శాంతి పురస్కారం- 2023' అందుకున్నారు. పెదఅమిరంలోని మహాత్మా గాంధీ మెమోరియల్ ట్రస్ట్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి సంస్థ ప్రతినిధి చర్ల మృదులకుమారి ఎంఆర్ రాజుకు పురస్కారం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పలువురు మాట్లాడుతూ మహాత్మాగాంధీ స్ఫూర్తితో నాలుగు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్య, వైద్య సేవలు అందించారన్నారు. అనంతరం ఎంఆర్ రాజును పూలమాలలు దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు. పురస్కార గ్రహీత ఎంఆర్ రాజు మాట్లాడుతూ గాంధీజీ సత్యం అహింస విధానాలే దేశ ఔన్నత్యానికి పునాదులన్నారు. సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు, ఎంజీఎం ట్రస్ట్ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.